సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. గంగాధర్‌కు రూ.60 వేలు, మహంకాళి శ్రీనివాస్‌కు రూ.26 వేలు, చంద్రకళకు రూ.30 వేలు, వినయ్‌కి రూ. 51 వేలు, నాగమణికి రూ.42 వేలు మంజూరు కాగా.. శనివారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నాయకులు చిన్నాయాదవ్, నవీన్‌యాదవ్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

వెంకన్నస్వామికి ప్రత్యేక అలంకరణ



మల్కాజిగిరి: ఆనంద్ బాగ్‌లోని లక్ష్మీవేంకటేశ్వర దేవస్థానంలో ఏకాదశి తిథి సందర్భంగా మూలవిరాట్‌ను ఆపిల్ పండ్లతో అలంకరించారు. అనంతరం ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తులసీరమణాచార్యులు, ఈవో రవీందర్‌రెడ్డి, క్లర్క్ సుధాకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



గౌతంనగర్: తెలంగాణ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి సందీప్‌రాజ్ గౌతంనగర్‌లోని జయగిరి నృసింహస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు అనంతకృష్ణ, వెంకటేష్‌యాదవ్, ప్రవీణ్, ఆలయ చైర్మన్ బాలరాజుయాదవ్, కొమురయ్య, రాము, జెన్నయ్య, ప్రభాకర్, విక్కీ బాబు, శ్రీనివాస్, ఆలయ అర్చకులు రఘుకిరణాచార్యులు పాల్గొన్నారు.

ఉప్పల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల బదిలీ

ఉప్పల్: ఉప్పల్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో అధికారులను గ్రేటర్ కమిషనర్ బదిలీ చేశారు. ఇక్కడ ఇన్‌చార్జ్ ఏసీపీగా పనిచేసిన ముంతాజ్ స్థానంలో మెహిదీపట్నంలో ఏసీపీగా పనిచేసిన కృష్ణమూర్తి ఉప్పల్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్‌గా, ఇక్కడి సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేసిన సురేష్‌కుమార్‌ను జూబ్లీహిల్స్‌కు, గాజులరామారంలో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేసిన తుల్జాసింగ్ ఉప్పల్ సర్కిల్‌కు బదిలీ చేశారు. సోమవారం వీరు విధుల్లోకి వచ్చే అవకాశం ఉంది.

చర్లపల్లి చెరువు సందర్శన



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీదేవి

కుషాయిగూడ: తెలంగాణ జైళ్లశాఖ, హైడ్రా చర్లపల్లి చెరువు అభివృద్ధికి శ్రీకారం చుట్టడంతో శనివారం స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. చర్లపల్లి చెరువును దత్తత తీసుకుని అభివృద్ధి చేసేందుకు వచ్చిన తెలంగాణ జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్యమిశ్రా, హైడ్రా అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చెరువు అభివృద్ధిపై ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె ఇంజినీరింగ్ డీఈ బాలకృష్ణతో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి



ఉప్పల్ మినీ శిల్పారామంలో కీర్తనలు ఆలపిస్తున్న దృశ్యం

ఉప్పల్: ప్రపంచ సంగీతం (మ్యూజిక్ డే) దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ మినీ శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం డాక్టర్ ఎంసీ. వెంకట్ ఆధ్వర్యంలో ఆయన శిష్య బృందంచే నిర్వహించిన సంగీత విభావరి ఎంతగానో అలరించింది. అన్నమాచార్య కీర్తనలు గణేశస్తుతి, శివస్తుతి, అమ్మవారి గీతాలు, సాంప్రదాయ గీతాలను కళాకారులు ఆలపించి మెప్పించారు.

ఫిట్‌నెస్‌లేని వాహనాలపై ప్రత్యేక నజర్



ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు

ఉప్పల్: గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు. దీనికనుగుణంగానే అనేక భద్రతాచర్యలు తీసుకుంటున్నామన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను స్కూల్‌కు పంపించేటప్పుడు అన్ని జాగ్రత్తలు చెప్పి పంపాలన్నారు. ముఖ్యంగా స్కూల్ పిల్లలను తీసుకొచ్చే వాహనాలను ఒక్కటి కూడా వదలకుండా తనిఖీ చేస్తున్నారు. ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దాదాపుగా 60కి పైగా ప్రైవేట్ స్కూల్స్ ఉన్నాయి. అందుకు తగినట్టుగా ట్రాఫిక్ సిబ్బంది ఉదయం 7 గంటలకే విధులకు హాజరవుతున్నారు. స్కూల్స్ ప్రారంభం సమయం, సాయంత్రం వదిలే సమయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఇన్‌స్పెక్టర్ చెప్పారు.

నిబంధనలు పాటించని వాహనాలు సీజ్..

ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళిక అవసరం. పోలీస్ కమిషనర్ రాచకొండ సుధీర్‌బాబు ఇచ్చిన ఆదేశాలనుసారంగా రోడ్డుపైకి వచ్చిన ప్రతి వాహనానికి ఫిట్‌నెస్ తప్పనిసరిగా ఉండాలి. అలా లేని వాహనాలను వెంటనే సీజ్ చేస్తున్నారు. ట్రాఫిక్ స్తంభించే ప్రాంతాలైన ఉప్పల్ చౌరస్తా, వరంగల్ బస్‌స్టాప్, ఉప్పల్ విద్యుత్ జంక్షన్ బస్‌స్టాప్, సర్వే ఆఫ్ ఇండియా, హబ్సిగూడ చౌరస్తాలపై ప్రత్యేక దృష్టి సారించారు.



స్కూల్‌వ్యాన్, ఆటో డ్రైవర్లకు ఇన్‌స్పెక్టర్ సూచనలు

స్కూల్ విద్యార్థులను తరలించే ఆటో, వ్యాన్, బస్సు డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసులు చేసే ముఖ్య సూచనలు వారు నడిపించే వాహనాలకు ఫిట్‌నెస్ తప్పనిసరిగా ఉండాలి.

- ప్రతి వాహనంలో విధిగా ఫస్ట్ ఎయిడ్‌బాక్స్ ఉండి తీరాలి. ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.
- యూనిఫాం విధిగా ధరించాలి. పిల్లలను తమ వాహనాల్లో కుక్కకుండా నిబంధనల మేరకు జాగ్రత్తగా స్కూళ్లకు చేర్చి తిరిగి క్షేమంగా ఇంటికి పంపించాలి.

తల్లిదండ్రులకు సూచనలు

తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూల్‌కు నేరుగా తీసుకెళ్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. వ్యాన్, ఆటో, బస్సుల ద్వారా తమ పిల్లలను పంపితే డ్రైవర్ ప్రవర్తన, నేరచరిత్రపై ఆరా తీయాలి.

- వాహనానికి ఫిట్‌నెస్ ఉందా.. గతంలో ఎలాంటి తప్పుడు పనులకు పాల్పడ్డాడా.. తదితర విషయాలను తెలుసుకోవాలి. ఖర్చు తగ్గుతుందని చిన్నారుల భవిష్యత్తుతో ఆటలాడుకోవద్దు.

స్కూల్ యాజమాన్యం గుర్తుంచుకోవాల్సినవి..

- స్కూల్స్‌కు విద్యార్థులతో వచ్చే వాహనాలను స్కూల్ ఆవరణలోకి వచ్చే విధంగా స్కూల్ ఎదుటే వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలి.
- ప్రతి విద్యార్థిని క్షేమంగా స్కూల్‌లోకి తీసుకెళ్లి, తిరిగి పంపించేటప్పుడు బస్సు ఎక్కే వరకు బాధ్యత తీసుకోవాలి. బస్సు డ్రైవర్లు సత్ప్రవర్తన కలిగిన వారినే ఎంచుకోవాలి. ప్రతి బస్సుకు విధిగా ఫిట్‌నెస్ ఉండాలి.

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: ఉద్యమకారులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచి, మలిదశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ జయశంకర్ ప్రజల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఉద్యమకారులు జేఏసీ వెంకన్న, మురుగేష్, ఉపేందర్, సిద్ధిరాములు, కృష్ణగౌడ్, ఖలీల్, నర్సింగ్, ఉస్మాన్, బాబూరావు తదితరులున్నారు

ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి



చెట్లకొమ్మల తొలగింపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: నీటి ఎద్దడి నివారణకు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. శనివారం హార్టికల్చర్, విద్యుత్ విభాగం అధికారులతో కలిసి భ్రమరాంబికానగర్, విష్ణుపురి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీల్లోని ప్రతి పార్కులో ఇంకుడుగుంత ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేటప్పుడు విద్యుత్, హార్టికల్చర్ విభాగం అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రైవేట్ టెలికాం ఆపరేటర్లు ఏర్పాటు చేసిన పోల్స్‌కు ఉన్న తీగలు, చెట్ల కొమ్మలు వారే తొలగించేలా చూడాలన్నారు. ఏడీఈ చంద్రశేఖర్, ఏఈ శ్రీనివాస్, బద్రి, నాగరాజు, నర్సింహ,నాని, భూపాల్ పాల్గొన్నారు.

మినీ ట్యాంక్‌బండ్‌పై ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న రజకసంఘం సభ్యులు

గౌతంనగర్: ఐఎస్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో రజక సంఘం సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ.. సఫిల్‌గూడ మినీట్యాంక్‌బండ్‌పై గతేడాది చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తే కొందరు నాయకుల ప్రోద్బలంతో విగ్రహాన్ని తొలగించారని, గత రెండ్రోజుల క్రితం ప్రజాప్రతినిధులు ట్యాంక్‌బండ్‌పై ఎలాంటి విగ్రహాలను ఏర్పాటు చేయకూడదని అధికారులకు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో విగ్రహాన్ని పెట్టుకోమని, ఇప్పుడు వద్దు అనడానికి గల కారణాన్ని ప్రశ్నించారు. అన్ని రాజకీయ వర్గాల వారు, ప్రజలు సహకరించాలని కోరారు. సతీష్, శ్రీకాంత్, మల్లయ్య, యాదగిరి, సిద్దులు, బాబు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రూ.1.4 కోట్లతో అభివృద్ధి పనులు



శంకుస్థాపన చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత

ఉప్పల్: రూ. 1.4 కోట్లతో చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. డివిజన్ పరిధిలోని న్యూరామ్‌నగర్, బీరప్పగడ్డ, ప్రశాంత్‌నగర్ కాలనీల్లో రూ. 80 లక్షలతో మురుగునీటి కాల్వల పైపులైన్, సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు కావేరినగర్ కల్వర్టు వద్ద రూ.16.5 లక్షలతో బాక్స్‌డ్రైన్ పనులు, రూ.7 లక్షలతో చైన్‌లింక్ ఫెన్సింగ్ తదితర పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, నియోజకవర్గానికి ఎక్కడా లేని విధంగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ఎలాంటి సమస్యలైన తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్, ఈఈ హరిలాల్, డీఈ వినీల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

రామంతాపూర్ : సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అపోలో ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు స్థానిక గోఖలేనగర్ బాలభారతి పాఠశాలలో ఉచితవైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు సత్తిరాజు కపిలేశ్వర్, ప్రధాన కార్యదర్శి జాలివెంకటరెడ్డిలు తెలిపారు. ఈ శిబిరంలో దంతాలు, కళ్లు, బీపీ, షుగర్ కీళ్ల నొప్పులు ఇతర సాధారణ వ్యాధులకు చికిత్స సూచనలు, సలహాలతో పాటు ఉచితంగా మందులు అందజేస్తారని వారు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు 9908449991.

'మహనీయులను అగౌరవపరిస్తే సహించం'

మల్కాజిగిరి: మహనీయులను అగౌరపరిస్తే ఊరుకోమని రాష్ట్ర బీసీ అభివృద్ధి సంఘం ప్రచార కార్యదర్శి తుపాకుల జనార్దన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల మల్కాజిగిరి ఎమ్మెల్యే సఫిల్‌గూడ మినీట్యాంక్ బండ్‌పై బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను కోరడం హర్షనీయమన్నారు. స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ విగ్రహాల ఏర్పాటు వద్దని చెప్పడం మహనీయులను అవమానపరిచినట్లేనన్నారు. తన డివిజన్‌లో ఉన్న సఫిల్‌గూడ లేక్‌ను ఐదేళ్ల నుంచి పదవిలో ఉన్నా.. అభివృద్ధి చేయలేకపోయారన్నారు. బడుగు బలహీన వర్గాల ఓట్లతో గెలిచిన కార్పొరేటర్ వారి విగ్రహాల ఏర్పాటుకు అడ్డు చెబితే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

తెలంగాణ రుచులను ఆస్వాదిద్దాం !



ఫుడ్ ఫెస్టివల్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ శైలజ

బోడుప్పల్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలతో పాటు తెలంగాణ రుచులను ఆస్వాదిద్దామని బోడుప్పల్ కమిషనర్ శైలజ అన్నారు. బోడుప్పల్‌లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్‌ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ఫెస్టివల్‌లో మహిళలు రుచికరమైన వంటకాలు చేశారని, వాటిని మనం తిని ఆస్వాదిద్దామని పిలుపునిచ్చారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మల్లాపూర్: 33/11 మల్లాపూర్ నోమా సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవీ అశోక్‌నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9.30 నుంచి 2.30 వరకు నెహ్రూనగర్, అశోక్‌నగర్, హెచ్ఎల్ కేబుల్, మర్రిగూడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. 11 కేవీ స్టాండర్ టైల్స్ ఫీడర్ పరిధిలో మల్లాపూర్ పారిశ్రామికవాడలో 10 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నాచారంలో..

33/11కేవీ నాచారం సబ్‌స్టేషన్ పరిధిలో మల్టీస్టీల్, నైల్, వాయిత్ టర్బో, ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నాచారం ఐడీఏ రోడ్డు07, 08, వాయిత్ టార్బో ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ నాగరాజు తెలిపారు. స్టాలిన్ టైర్, అవురా, భాగ్యనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాచారం ఐడీఏ శాంతి బయలర్స్, రోడ్డు 05, 06, 08 మల్లాపూర్ నాచారం రోడ్డు, సింగంచెరువుతండా, ప్రసాద్ ఆసుపత్రి లైన్, 11 కేవీ హరియాణా స్టీల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఐడీఏ నాచారం 12,13,15 రోడ్డు, 11 కేవీ టెక్‌పార్క్ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాచారం ఐడీఏ రోడ్డు 12, జీవీకే ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ ప్రకటించారు.

కుషాయిగూడ: సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఆదివారం పలు ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ రామకృష్ణ శనివారం తెలిపారు. సాయిబాబా ఆలయం ఫీడర్ పరిధిలో ఈసీఐఎల్ మెయిన్‌రోడ్డు, కోర్టు కాంప్లెక్స్, జీనియా ఆసుపత్రి, ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, పద్మావతి ఫీడర్ పరిధిలో తులసీ ఆసుపత్రి, ప్రభుత్వాసుపత్రి, తాల్లూరి థియేటర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

సీతారాముల ఆలయ బ్రహ్మోత్సవాలు

బోడుప్పల్: 7వ డివిజన్ పరిధిలోని సాయిమారుతీనగర్ కాలనీలోని సీతారాముల దేవాలయం బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్‌రెడ్డి, దేవాలయ అధ్యక్షుడు శశికిరణ్, వెంకట్‌రాజు, చంద్రమౌళి, ఆంజనేయులు, మల్లేష్, నర్సిరెడ్డి, మహేందర్, మధురబాబు పాల్గొన్నారు.



పర్వతాపూర్ అరోరా యూనివర్సిటీలో..



బచ్‌పన్ అకాడమీ హైట్స్ స్కూల్‌లో..



ఉప్పల్ జిల్లా పరిషత్ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో..

సంపూర్ణ ఆరోగ్యానికి యోగా దివ్య ఔషధం

ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం ● యోగాసనాలు వేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు



రామంతాపూర్ బాలభారతి పాఠశాలలో..

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. శనివారం పలువురు మాట్లాడుతూ.. యోగా మానవాళికి ఒక దివ్య ఔషధమని, ప్రతి వ్యాధి నివారణకు ప్రత్యేక ఆసనం ఉందన్నారు. యోగాను ప్రతిరోజూ మన జీవితంలో భాగంగా చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతామన్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్కూళ్లు, గ్రౌండ్లలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ప్రపంచ యోగా దినోత్సవంలో భాగస్వాములయ్యారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం.



శ్రీనికేతన్ పాఠశాలలో..



త్రివేణి స్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



కాప్రా జెడ్పీ స్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



యోగా డేలో కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్



ఉప్పల్ గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్లో..



యోగాడే పాల్గొన్న మహిళలు



కాప్రా సర్కిల్ ఆఫీస్‌లో యోగాసనాలు వేస్తున్న డీసీ జగన్